PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

తెలంగాణ వ్యాప్తంగా
We Are Hiring
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- హైదరాబాద్ బ్యూరో రిపోర్టర్లు
- నియోజకవర్గ రిపోర్టర్లు
- కంటెంట్ రైటర్స్
విలేఖరులు కావలెను
వివరాలకై సంప్రదించండి : 94407 11117

తెలంగాణ సంపుటి : 01 సంచిక : 281 సోమవారం, మే 04 2026, పేజీలు - 5 వెల : 5 రూ/-

# తెలంగాణ కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం.. పలువురు మంత్రులకు ఉద్వాసన!

**హైదరాబాద్:** రాష్ట్రంలో మంత్రి వర్గంలో మార్పులు, కొత్త వారికి అవకాశం కల్పించడంపై కొనసాగుతున్న సస్పెన్స్.. మరికొన్ని రోజులు సాగనుంది. త్వరలోనే తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన ఉంటుందనే వార్తలు వస్తున్న వేళ.. అది ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం 5 రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కాగా.. సోమవారం ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలోనే కేరళలో కాంగ్రెస్ కూటమి యూడీఎఫ్‌కు మెజార్టీ వస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాల మధ్య.. హస్తం పార్టీ హైకమాండ్.. అటు వైపు దృష్టి పెట్టనుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక కేబినెట్ విస్తరణలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన వారికే కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోద ముద్ర వేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అదే సమయంలో ఇప్పటికే కేబినెట్‌లో ఉన్న పలువురు మంత్రుల వ్యవహార శైలిపై హైకమాండ్ అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో వారిని తప్పించి.. కొత్తవారికి అవకాశం కల్పించే సూచనలు కూడా కనిపిస్తున్నాయి. ఇక ఇప్పటికే మంత్రివర్గంలో రెండు ఖాళీలు ఉండగా.. మంత్రులను తప్పిస్తే మరింత మందికి అవకాశాలు రానున్నాయి. ఇక ఇప్పటికే ఉన్న 2 ఖాళీల్లో ఒకటి ఎస్టీలకు కేటాయించే సూచనలు ఉన్నాయి. దీంతో బాలూ నాయక్, రామచంద్రు నాయక్ వంటి వారు ఆ కేటగిరీలో మంత్రి పదవి



కోసం ఎదురుచూస్తున్నారు. డిప్యూటీ స్పీకర్ పోస్టుకు గతేడాది రామచంద్రునాయక్‌ను కాంగ్రెస్ పార్టీ ఫైనల్ చేసినా అది అసెంబ్లీలో ఎంపిక జరగకపోవడంతో ఎటూ తేలలేదు. అంతేకాకుండా గత అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ ఆఫీసును రెడీ చేసినా ఆ ప్రక్రియ మాత్రం ముందుకు సాగలేదు. ఇక మిగిలిన సీటు కోసం ఎవరిని ఎంపిక చేస్తారనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారింది. కేబినెట్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడంతో వారికి అవకాశం దక్కుతుందనే ప్రచారం జరుగుతోంది. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు సలహాదారుగా కేబినెట్ మంత్రి హోదాలో మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి ఉన్నారు. కేబినెట్ భేటీలకూ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉన్నారు. ఆయనను కేబినెట్‌లోకి తీసుకోవాలనే ప్రయత్నం ఎప్పటినుంచో జరుగుతుండటంతో మళ్లీ ఆయన పేరు తెరపైకి వస్తోంది. ఇక అదే జిల్లాకు చెందిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కొచ్చనే ప్రచారం జరుగుతున్న వేళ.. తమ ఇద్దరి ఆధ్వర్యంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం గమనార్హం. గతంలో వైఎస్-డీఎస్‌లాగా రేవంత్-మహేష్‌కుమార్‌గౌడ్ జోడి పని చేస్తుందని సీఎం పలు సభల్లో స్పష్టం చేశారు. దీంతో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పీసీసీ చీఫ్‌గానే కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చినప్పటి నుంచి మంత్రి పదవిపై ఆశగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా రేసులో ఉన్నారు. ఈసారి ఆయన ఆశగా కూడా ఉన్నారు. అయితే కోమటిరెడ్డి బ్రదర్స్ విషయంలో హైకమాండ్‌దే ఫైనల్ నిర్ణయం కానుంది. మంత్రి పదవి కోసం చూస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు కేబినెట్ హోదాతో.. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చినా బాధ్యతలు చేపట్టలేదు. వీరితోపాటు.. మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు కేబినెట్‌లో చోటుకోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ..



**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోసారి బహిరంగ లేఖ రాశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని కోరుతూ లేఖ రాస్తే ఎదురుదాడి చేయడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ మరో లేఖ రాశారు. లేఖలో ప్రస్తావించిన అంశాలు..'కళ్లుండి చూడలేని కబోది వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అబద్ధాలు, అవగాహనా రాహిత్యంలో ఆస్కార్‌కు తుమ్మల అర్హులు. కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) చట్టం తెస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది తెలంగాణ కాంగ్రెస్సే. సొంత పార్టీ మేనిఫెస్టోలో ఏం రాశారో కూడా తెలుసుకోలేని అసమర్థుడు మంత్రి తుమ్మల. ఎమ్మెస్పీ నిర్ణయాధికారం కేంద్రానిదే.. అమలు చేసే బాధ్యత రాష్ట్రాలదే అని తెలియకుండా మాట్లాడతారా?. దాదాపు 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదని మీరే ఒప్పుకున్నారు కదా?. నరం లేని నాలుక ఏది మాట్లాడినా చెల్లుతుందని మాట్లాడుతోంది తుమ్మల నాగేశ్వరరావే. 'ఫసల్ బీమా యోజన' పథకాన్ని బీజేపీయేతర రాష్ట్రాల్లో అమలు చేయడం లేదా?.ఫసల్ బీమా పనికి రానిదైతే రెండున్నరేళ్లు కావొస్తున్నా ప్రత్యామ్నాయ పంటల బీమా పథకం ఎందుకు తీసుకురాలేకపోయారు?. కొత్త పథకం తీసుకురాకుండా, ఫసల్ బీమా అమలు చేయకుండా రైతుల నోట్లో మట్టి కొడుతోంది మీరు కాదా?. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోతున్న అబద్ధం.

# ధాన్యం కొనుగోలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఫెయిల్

**సిద్దిపేట, మే 03:** రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెయిల్ అయిందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఆదివారం జిల్లాలోని మల్లారం వద్ద సిద్దిపేట-కరీంనగర్ రాజీవ్ జాతీయ రహదారిపై ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేస్తూ రైతులకు మద్దతుగా హరీశ్ రావు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. 28 రోజులుగా వడ్లు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. పొద్దుతిరుగుడు, మొక్కజొన్నను



ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని రైతులు చెబుతున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు. వడ్లు పండించిన రైతులను ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వడ్లు కొన్నట్లే.. ప్రస్తుతం కూడా వాటిని కొనుగోలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్లు ప్రారంభించినా.. ధాన్యం కొనుగోలు జరపడం లేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్లు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## కేసీఆర్ స్కీమ్‌లకే కాదు..

### వైఎస్ఆర్ పథకాలకూ పాతరేస్తావా

### సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఘాటు లేఖ



**హైదరాబాద్ :** 14లక్షల మంది విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రద్దు చేసేందుకే చీకటి జీవో 7ను తీసుకొచ్చారని మండిపడ్డారు. ఈ మే రకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఘాటు లేఖ రాశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టాడని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. విద్యాశాఖను విధ్వంసం చేసేందుకే నీ దగ్గర పెట్టుకున్నావా అని నిలదీశారు. కేసీఆర్ స్కీమ్‌లకే కాదు.. వైఎస్ఆర్ పథకాలకూ పాతరేస్తావా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ లేఖ యథాతథంగా..' రెండున్నరేళ్ల మీ అసమర్థ పాలనలో ఇప్పటికే విద్యా వ్యవస్థను కుప్పకూల్చి క్షమించరాన్ని పాపాన్ని మూటగట్టుకున్నారు. ఇప్పుడు ఏకంగా ఉన్నత చదువులకు నిరుపేదలను పూర్తిగా దూరం చేసేలా విద్యార్థులకు వెన్నుపోటు పొడుస్తారా? రాష్ట్రంలోని 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు కొండంత అండగా నిలిచే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని రద్దుచేసేలా మీరు చేస్తున్న కుట్ర భయంకరమైనది. మీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు సమాజానికి అర్థమైపోయింది.

# హోరాహోరీ పోరులో ఆ పార్టీదే ఎడ్జ్ తేల్చేసిన తాజా సర్వే..

**పశ్చిమ బెంగాల్:** పశ్చిమ బెంగాల్ తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలు హోరాహోరీగా సాగినట్లు ఇప్పటికే పలు ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. రేపు బెంగాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాల ప్రకటించేందుకు ఈసీ సిద్ధమవుతోంది. అయితే ఈవీఎంలలో నిక్షిప్తమై ఉన్న ఓటరు తీర్పుపై ఉత్కంఠ నెలకున్న సర్వే సంస్థ పొలిటికల్ క్రిటిక్ తాజాగా బెంగాల్ ఓటర్ల అభిప్రాయాలు సేకరించింది. తమ తాజా పోస్ట్ పోల్ సర్వే ఫలితాలను ఇవాళ షేర్ చేసింది. ఇందులో బెంగాల్ ఎన్నికల్లో హోరాహోరీ పోరు జరిగినట్లు తేలింది. పశ్చిమ బెంగాల్లో ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 294 సీట్లు ఉన్న అసెంబ్లీలో అధికార, విపక్షాలైన టీఎంసీ, బీజేపీ మధ్య తీవ్ర పోరు జరిగినట్లు నిర్ధారణ అయింది. ఇందులో టీఎంసీ 149-159 సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని పొలిటికల్ క్రిటిక్ తాజా సర్వే



అంచనా వేసింది. అలాగే రెండో స్థానంలో నిలుస్తున్న బీజేపీకి 132-142 సీట్లు లభించే అవకాశం ఉన్నట్లు తేల్చింది. ఇతరులకు 1-5 సీట్లు లభిస్తాయని పొలిటికల్ క్రిటిక్ అంచనా వేస్తోంది. పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా జరిగిన హోరాహోరీ పోరులో అతి స్వల్ప ఆధిక్యాలతో అభ్యర్థులు గెలువబోతున్నట్లు ఈ సర్వే తేల్చింది. అలాగే ఓట్ల వాటాలో చిన్నపాటి మార్పులు కూడా సీట్ల ఫలితాలను గణనీయంగా మార్చగలవని తెలిపింది. గ్రామీణ, పట్టణ ఓటింగ్ సరళిలో స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోందని పొలిటికల్ క్రిటిక్ తెలిపింది. మహిళా లబ్ధిదారులైన ఓటర్లు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారని వెల్లడించింది. ఎగ్జిట్ పోల్స్ సమయంలో చాలా మంది ఓటర్లు సంకోచించినప్పటికీ, ఓటింగ్ తర్వాత మరింత బహిరంగంగా తమ అభిప్రాయాలను పంచుకున్నారని పేర్కొంది. తమది ఎగ్జిట్ పోల్ కాదని పోల్ అనంతర సర్వే మాత్రమేనని తెలిపింది. ఇందులో నమూనా పరిమాణం పరిమితంగానే ఉన్నా క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష సంభాషణల ఆధారంగా రూపొందించినట్లు ప్రకటించింది.

## తమిళనాడు తీర్పు క్లియర్

### విజయ్ ఎక్కడో తేల్చేసిన తాజా సర్వే..!



**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై ఇప్పటికే పలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. రేపు తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు కూడా ప్రకటించబోతున్నారు. ఇలాంటి సమయంలో ఓటర్ల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఇంకా సర్వే సంస్థలు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఇదే క్రమంలో పొలిటికల్ క్రిటిక్ నిర్వహించిన తాజా ఎగ్జిట్ పోల్ ఫలితాలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇందులో తమిళనాడు ఎన్నికల ఫలితాలు చాలా క్లియర్ గా ఉన్నట్లు తేలింది. పొలిటికల్ క్రిటిక్ అంచనాల ప్రకారం 234 సీట్లున్న తమిళనాడు అసెంబ్లీలో ఈసారి జరిగిన ఎన్నికల్లో డీఎంకే కూటమి ఘన విజయం సాధించబోతోంది. ఈసారి డీఎంకే కూటమికి 147-157 సీట్లు దక్కబోతున్నట్లు పొలిటికల్ క్రిటిక్ అంచనా వేసింది. విపక్ష అన్నాడీఎంకే కూటమికి 58-68 సీట్లు లభిస్తాయని తెలిపింది. చివరిగా విజయ్ కొత్త పార్టీ టీవీకేకు కేవలం 9-19 సీట్లు లభించే అవకాశం మాత్రమే ఉందని తేల్చింది.

### అమెరికా 9కి ఇరాన్ 14తో కౌంటర్

## ముందే తేల్చేసిన ట్రంప్..



**అమెరికా:** రెండు నెలల క్రితం ఇజ్రాయెల్ తో కలిసి ఇరాన్ పై యుద్ధం ప్రారంభించిన అమెరికా ఇప్పుడు దాన్నుంచి ఎలా బయటపడాలో తెలియడం లేదు. ఓవైపు స్వదేశంలో ఇరాన్ పై యుద్ధం చేయడం లేదని కాంగ్రెస్ కు చెప్పుకుంటున్న ట్రంప్ సర్కార్.. మరోవైపు ఇరాన్ కు యుద్ధం ముగింపుకు 9 ప్రతిపాదనలు పంపింది. దీనికి కౌంటర్ గా ఇరాన్ 14 పాయింట్ల శాంతి ప్రణాళికను పంపింది. సీజ్ ఫైర్ కొనసాగింపు అక్కర్లేదని, 30 రోజుల్లో మొత్తం యుద్ధం ముగించాలని అమెరికాకు ప్రతిపాదించింది. ఇరాన్‌కు చెందిన తస్నీమ్ వార్తా సంస్థ ప్రకారం, అమెరికా పంపిన తొమ్మిది సూత్రాల ప్రణాళికకు ప్రతిస్పందనగా ఈ 14 సూత్రాల ప్రణాళికను రూపొందించారు. అమెరికా రెండు నెలల కాల్పుల విరమణను కోరిందని, అయితే సంధిని పొడిగించడం కంటే యుద్ధాన్ని ముగించడంపై దృష్టి పెట్టాలని ఇరానీయులు కోరుకుంటున్నారని ఆ ప్రణాళికలో పేర్కొన్నారు. 30 రోజుల్లోగా అన్ని సమస్యలను పరిష్కరించాలని ఇరాన్ కోరుకుంటోందని కూడా అందులో ఉంది. భవిష్యత్ దాడులకు వ్యతిరేకంగా హామీలు, ఇరాన్ పరిసరాల నుండి అమెరికా బలగాల ఉపసంహరణ, స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తుల విడుదల, ఆంక్షల ఎత్తివేత, యుద్ధ నష్టపరిహారం, లెబనాన్‌తో సహా అన్ని శత్రుత్వాలను అంతం చేయడం.

### పవన్ ఆలోచనకు పీవీ సింధు ప్రశంసలు

# స్పందించిన జనసేనాని..

**అమరావతి, మే 03:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో చేపట్టిన ఓ కార్యక్రమం ప్రశంసలు అందుకుంటోంది. అదే మ్యాజిక్ డ్రెయిన్స్. గ్రామాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థ రూపురేఖల్ని మారుస్తుందని భావిస్తున్న ఈ కార్యక్రమంపై పలువురు ప్రముఖులు ఇప్పటికే స్పందిస్తున్నారు. ఇదే క్రమంలో ఒలింపిక్ పతక విజేత, స్టార్ షట్లర్ పీవీ సింధు కూడా స్పందించింది. పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన గ్రామీణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విప్లవాత్మక ఆలోచనలను అమలు చేస్తున్నారని పీవీ సింధు అభిప్రాయ పడ్డారు. పవన్ ఆలోచనల్లో పురుడు పోసుకున్న మ్యాజిక్ డ్రెయిన్స్ పల్లెల్లో మురుగు సమస్య నివారణలో గేమ్ ఛేంజర్ లాంటిదన్నారు. పవన్ 20 నెలల పాలన గురించి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ సింధు ఓ వీడియో విడుదల చేశారు. ఇందులో మ్యాజిక్ డ్రెయిన్స్ లాంటి సరికొత్త విధానాలు అమలు చేయడంపట్ల ఆనందం వ్యక్తం



చేశారు. పాలనా వ్యవహారాలు కొత్తే అయినా పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమాలతో ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తున్నారని ప్రశంసించారు. దేశంలో మెజారిటీ శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తుంటారని, కానీ గ్రామాల్లో పారిశుధ్యం పెద్ద సవాలుగా ఉంటుందన్నారు. సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేక ప్రజలు అపరిశుభ్ర వాతావరణంలో జీవనం సాగిస్తూ ఉంటారన్నారు. అస్తవ్యస్తమైన డ్రెయినేజీ వ్యవస్థ, అడుగడుగునా అపరిశుభ్రంతో అల్లాడుతున్న గ్రామాల్లో ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏుఋఋఅఋశ్రీఋఅ గారి సంకల్పం వెలుగులు నింపింది. ఇంకుడు కాలువలతో కూడిన మ్యాజిక్ డ్రెయిన్లు మురుగు రహిత పల్లెలను ఆవిష్కరిస్తున్నాయి. సిమెంట్... ఈ సమస్యకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మ్యాజిక్ డ్రెయిన్స్ రూపంలో అద్భుత పరిష్కార మార్గాన్ని కనుగొన్నారని కితాబిచ్చారు. ఇంకుడు గుంతలతో కూడిన డ్రెయిన్లు ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీటిని క్షణాల్లో మాయం చేస్తాయన్నారు. మూడంచెల ఫిల్టర్ బెడ్ల ద్వారా శుద్ధి చేయబడిన నీటిని భూగర్భ జలంగా మార్చేస్తాయని తెలిపారు. మురుగు నీటి పరిష్కార మార్గం అన్నారు.

సోమవారం,
మే 04 2026
PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి



# నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలి

**– మేడే అమరుల స్ఫూర్తితో కార్మికోద్యమాన్ని బలోపేతం చేయాలి**

**– సిఐటియు రాష్ట్ర నేత మంద నరసింహారావు**



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):**నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని మేడే అమరుల స్ఫూర్తితో కార్మికోద్యమాన్ని బలోపేతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర నేత మంద నరసింహారావు పిలుపునిచ్చారు.
సిఐటియు కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక ఉత్సవ్ మేడే వారోత్సవాల నిర్వహణలో భాగంగా ఆదివారం హనుమాన్ బస్తి సెంటర్ నందు జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సభకు సిఐటియు పట్టణ కార్యదర్శి భూక్య రమేష్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా మందా నరసింహారావు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసే విధంగా కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పద్ధతికి వ్యతిరేకంగా కార్మికులు ప్రజలు కలిసి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో మేడే అమరవీరుల త్యాగాల ఫలితంగా వచ్చిన 28 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నూతనంగా కార్మికులకు వ్యతిరేకంగా హక్కులను భక్షించే పద్ధతిలో బిజెపి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులపై పెను భారాన్ని మోపుతూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత కార్మిక వర్గంపై పెత్తనం చెలాయించాలని కార్మికుల శ్రమను దోచుకొని పెట్టుబడిదారులకు బడా యాజమాన్యాలకు ఊడిగం చేస్తూ అధికార దాహంతో తను ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్న బిజెపి మతోన్మాద విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. కార్మికులు కష్టించి పనిచేసే భారత దేశ ఉత్పత్తిలో భాగస్వాములు అవుతున్న కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మిక వ్యతిరేక విధానాలపై చైతన్యవంతమైన ఉద్యమాలు నిర్మించాలని సిఐటియు పిలుపునిస్తుందన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పోరాటం చేస్తున్నప్పుడు ప్రజలు వెన్నంటే ఉండి కార్మికులకు అండగా నిలబడాలని వారి పోరాటాలకు సంపూర్ణ మద్దతు తెలియజేసి కార్మికులు కర్షకులు ఐక్యంగా బిజెపి చేస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను మతోన్మాద విధానాలను అర్థం చేసుకొని చైతన్యవంతంగా ముందుకు అడుగులు వేయాలని కార్మిక వర్గాన్ని రక్షించి భారతదేశాన్ని కాపాడాలని కార్మికులకు ప్రజలకు పిలుపునిచ్చారు. వాడవాడల మేడే అమరవీరుల త్యాగాలను వారి ఔన్నత్యాన్ని ప్రస్తుత మార్గదర్శకాన్ని వివరించడానికి సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను కర్షకులను చైతన్యం చేస్తూ కార్మిక ఉత్సవ్ పేరుతో వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నివాస ప్రాంతాల వద్ద జరుగుతున్న కార్మిక ఉత్సవము మే ఒకటి నుండి ఏడవ తారీఖు వరకు నిర్వహిస్తున్నట్లు ఈ వారోత్సవాలలో కార్మికులు కుటుంబాలతో సహా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరా రు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్, జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు, అంబాల దుర్గమ్మ, నందిపాటి రమేష్, సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు గూగులోత్ సక్రాం, ఎంప్లాయిస్ యూనియన్ నాయ కులు జి.రాజారావు, ఎమ్మెస్ ప్రకాష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సమ్మయ్య, సిఐటియు నాయకులు ఎన్ ఎస్ రా జు, గిరి ప్రసాద్, విజయ్ మోహన్, ప్రజానాట్యమండలి కళా కారులు రాములు, రఘు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**తొర్రూర్, విశాలజ్యోతి:**పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఎస్సీ ఎస్టీ అసో సియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్య క్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ రీజియన్ అధ్యక్షులు గూడెల్లి దేవేందర్ అధ్యక్షత జరిగిన ఎన్నికల్లో తొర్రూరు డిపో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ధర్మారపు దర్గయ్య ఇడిసి, సెక్రటరీగా రమణ కండక్టర్ ను, ట్రెజరీగా కిరణ్ కుమార్ కండక్టర్ లు ఎన్నికయ్యారు.

# పదవ తరగతి జిల్లా టాపర్ కి సన్మానం

**– అభినందించిన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్**



**మహబూబాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో ఈరోజు హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ ఇటీవల పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామి నేషన్ లో మహబూబాబాద్ జిల్లా ర్యాంకు సాధించిన పానిని స్కూలు మహబూ బాబాద్ తల్లిదండ్రులు శివప్రసాద్ అనిత దంపతుల కుమార్తె సుమన శ్రీ కి మిఠాయి తినిపించి అభినందించి సన్మానం చేసిన హ్యూమన్ రైట్స్ డాక్టర్ మంగళపల్లి హుస్సేన్. సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షకు ముందు కూడా ఆమెకు పరీక్ష సామాగ్రి ఇవ్వడము జరిగిందని అన్నారు అంతే కాకుండా భవిష్యత్తులో ఉన్నంత చదువులకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు .ఇష్టపడి కష్టపడి చదివితే ఉన్నంత శిఖరాలు సాధించవచ్చు అని విద్యార్థిని విద్యార్థులకు పిలుపు నిచ్చారు అలాగే పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు ఎలాంటి ఆత్మహత్యలు చేసుకోకూడదు అన్ని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎగ్జామ్ రాస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరత జాతీయ రహదారిపై ధర్నా

**– నాగార్జున భారత్ గ్యాస్ ఏజెన్సీ**

**– గ్యాస్ కోసం జనం గొసలు**



**విశాలజ్యోతి( దంతాలపల్లి) :** ఉమ్మడి నరసింహులపేట మండలంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ నుండి దంతాలపల్లి మండలం మరియు నరసింహుల పేట మండలం లోని గ్రామాలకు గ్యాస్ పంపిణీ చేయడం జరుగుతుంది. ఉమ్మడి నరసింహులపేట మండలంకు భారత్ గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ కొరకు బుక్ చేసి 15 రోజులు దాటిన గ్యాస్ సిలిండర్ రాకపోవడంతో ఆదివారం గ్యాస్ లారీ వస్తుందన్న సమాచారం తెలుసుకున్న వినియోగదారులు గ్యాస్ లారీ కోసం ఎదురుచూస్తూ శనివారం అర్ధరాత్రి నుంచి భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద తమ ఖాళీ సిలిండర్లతో పడిగాపులు కాస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున కూడా గ్యాస్ ఏజెన్సీ లారీ లోడ్ రాకపోవడంతో భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులను వినియోగదారులు అడుగుదామని వెళ్తే వారు కూడా అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులకు సమాధానం చెప్పే వారు ఎవరు లేరని ఆగ్రహించి వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ఖాళీ సిలిండర్లతో గ్యాస్ వినియోగదారులు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు చేరుకొని గ్యాస్ వినియోగదారులను శాంతించాలని కోరారు. పోలీసులతో వినియోగదారులు గ్యాస్ రాక నెల రోజుల గడుస్తుందని గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసిన 15 రోజులైనా భారత్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది వచ్చి సమాధానం చెప్పేంత వరకు ఇక్కడి నుండి కదలమని రోడ్డుపై బైఠాయించారు. వినియోగదారులను పోలీసులు బలవంతంగా పక్కకు తప్పించి ట్రాఫిక్ ను నియంత్రించారు. భారత్ గ్యాస్ లో పనిచేసే సిబ్బంది చేతివాటంతో గ్యాస్ కొరత సృష్టిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది వినియోగదారుల నుండి ముందుగానే ఖాళీ సిలిండర్లు తీసుకెళుతున్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ బుక్ చేసిన వెంటనే ఓటీపీలు చెప్పమని ఫోన్ చేస్తున్నారని వాపోయారు. గ్యాస్ బుక్ చేసిన వారికి గ్యాస్ ఇవ్వకుండా గ్యాస్ ఏజెన్సీ వద్దకు వచ్చిన వినియోగదారులకు రాలేదని సర్ది చెప్పి గ్యాస్ సిబ్బంది బ్లాక్ లో అమ్ముకొని గ్యాస్ కొడతా సృష్టిస్తున్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఎక్కడలేని కొరత ఉమ్మడి నరసింహులపేట మండలంలో ఎందుకు ఏర్పడుతుందని వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ ని నిలదీస్తున్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ ఎందుకు లేదని దీని అంతర్యం ఏమిటని గ్యాస్ వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. జిల్లాకు సంబంధించిన సివిల్ సప్లై అధికారులు భారత్ గ్యాస్ ఏజెన్సీ పై తనిఖీలు ఎందుకు జరపటంలేదని గ్యాస్ వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. గ్యాస్ కొరత సృష్టిస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్యాస్ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొన్న యూరియా కొరత నిన్న పెట్రోల్ కొరత నేడు గ్యాస్ కొరత ప్రభుత్వ తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గ్యాస్ సమస్యను పరిష్కరించి గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ అందించాలని ప్రజలు కోరుతున్నారు


# మొక్కజొన్న రైతులను ఆదుకోండి




**గురజాల, విశాలజ్యోతి:** గురజాల మండలంలో కురిసిన అకాల వర్షం కారణంగా కొండేపత్తి పల్లయ్య అనే రైతుకు సంబంధించి పది ఎకరాలకు సుమారుగా ఏడు లక్షల రూపాయలు మొక్కజొన్న పంట పూర్తిగా నీటిమయమైందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండేపత్తి పల్లయ్య రామపురం క్యాంపు నందు నివసిస్తుంటాడు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతుకు న్యాయం చేయాలని తగిన పరిహారం అందించాలని స్థానికులు గ్రామ ప్రజలు రైతులు తెలియజేస్తున్నారు.

# దోపిడీలకు పాల్పడుతున్న గ్యాంగ్ ను అరెస్ట్

**– 566 గ్రాముల బంగారంను రికవరీ చేసిన పోలీసులు**



**గురజాల, విశాలజ్యోతి:** గురజాల పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఎస్పి బి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ కారంపూడి లోజరిగిన దోపిడీ గ్యాంగ్ ను అరెస్టు చేసి వారి వద్ద నుండి 566 గ్రాముల బంగారంను రికవరీ చేసినట్టు ఆయన తెలిపారు. సులభంగా డబ్బు సంపాదించాలని భావించిన ఈ గ్యాంగ్ బంగారు ఆభరణాలు తీసుకువెళ్లే వ్యక్తులను లక్ష్యంగా టార్గెట్ చేసుకొని దాడులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యంగా బంగారు షాపులకు ఆర్డర్ పై ఆభరణాలు సరఫరా చేసే వారిని టార్గెట్ చేస్తున్నట్టు, తెలిపారు. కేసులో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. వీరిని పేట సన్నగండ్ల గ్రామ సమీపంలోని ఎన్ఎస్పి కాలువ కట్ట వద్ద ప్రత్యేక బృందాలు పట్టుకున్నాయని తెలిపారు. నిందితుల నుండి రెండు బైకులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

# జీతాలు లేక పస్తులు ఉంటున్న ఉద్యోగులు

**– ఎన్ హెచ్ ఎం ఉద్యోగులపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది**



**హైదరాబాద్ , విశాలజ్యోతి:**ఎన్. హెచ్. ఎం. 2018లో 510 మరియు 730 జీవోలో మిస్ అయినవాళ్లు లో నష్టపోయిన ఉద్యోగులకు కుటుంబాలకు న్యాయం చేయాలని, నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న 17541 ఉద్యోగులందరికీ ప్రభుత్వం 2026 ఏప్రిల్ నెల వేతనం,7 నెలల పి.ఆర్.సి. ఏరియర్స్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కోరారు. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ 2018 సంవత్సరంలో 510 జీవో 2021 లో 730 జీవోలో మిస్ అయినవాళ్లు ఉద్యోగుల కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని నష్టపోయిన ఉద్యోగుల ఎన్ హెచ్ ఎం. ఉద్యోగులు... అనగా ...అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ మేనేజర్, అకౌంటెంట్, ఎం.ఎన్. ఓ, వాచ్ మెన్, స్వీపర్, బ్లడ్ బ్యాంక్ డి.ఈ.ఓ, టీ – హబ్, పి.హెచ్.సి, ఎస్.ఎన్. సి.యు, ఆరోగ్య మహిళ డాటా ఎంట్రీ ఆపరేటర్స్ , బ్లాక్ లెవెల్ అకౌంటెంట్స్, డెంటల్ టెక్నీషియన్, డెంటల్ అసిస్టెంట్, డి.ఐ.ఈ.సి.లో సోషల్ వర్కర్, స్పెషల్ ఎడ్యుకేటర్ , ఆర్.కే.ఎస్.కే. కౌన్సిలర్, న్యూట్రిషన్ కౌన్సిలర్, ఎన్.సి.డి. కౌన్సిలర్, ఎం సి హెచ్ ఓ.టి. అసిస్టెంట్, ఎస్.ఎన్.సి యు సపోర్టింగ్ స్టాఫ్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డ్రైవర్స్, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ అటెండర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కాంటిజెంటీ వర్కర్స్, ఆయుష్ డిపార్ట్మెంట్లో ఎన్.ఎన్.ఓ/ఎం.ఎన్.ఓ. ,ఎం.సి.హెచ్. హాస్పిటల్ లో సెక్యూరిటీ గార్డ్, వాచ్ మెన్, స్వీపర్ ,ఎస్. ఎన్.సి.యు సపోర్టింగ్ స్టాఫ్, ఎం.సీ.హచ్ ఎల్డేర్లీ , ఎన్.సి.డీ. పాలటివ్ కేర్ ఫిజియోథెరపిస్ట్ ఎన్.ఆర్.సి.సపోర్టింగ్ స్టాఫ్, మాతా శిశువు సంరక్షణ కేంద్రం సెక్యూరిటీ గార్డ్స్ సపోర్టింగ్ స్టాప్ వీరందరికీ తక్కువ వేతనం వస్తున్నాయి. వీరందరూ కూడా 510 మరియు 730 జీవోలో మిస్ అయినవాళ్లు... కావున రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అమలు చేయాలి, మహిళా ఉద్యోగులకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలి, ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలి డిమాండ్ చేశారు. ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా ప్రక్షాళన చేసి ఉద్యోగులందరని రెగ్యులరైజ్ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం తెలంగాణ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మరియు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని ప్రారంభించిన కడియం కావ్య



**హనుమకొండ, విశాలజ్యోతి:**వడ్డేపల్లి 60వ డివిజన్ లో 1 కోటి 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ పట్టణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వడ్డేపల్లి ప్రాంతంలో ఈ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. సాధారణ వైద్య సేవలతో పాటు తల్లి–శిశు సంరక్షణ, టీకాలు, నిర్ధారణ పరీక్షలు వంటి సేవలు ఒకే చోట అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి వార్డులో అవసరమైన ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కేంద్రంలో అందించే సేవలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని, ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలని కోరారు. ప్రజలకు ఎలాంటి వైద్య సమస్యలు ఉన్నా సమీపంలోని ఈ కేంద్రాన్ని ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, డి ఎం హెచ్ వో డాక్టర్ అల్లెం అప్పయ్య మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది, ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలు కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**– ఓయూ బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు నాగేందర్ కోదాటి**



**ఓయూ క్యాంపస్, విశాలజ్యోతి:**ప్రభుత్వం తీసుకొస్తున్న జీవో నం. 7 వల్ల రాష్ట్రంలో సుమారు 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. ఫీజు రీయింబర్స్మెంట్ వ్యవస్థను బలహీనపరచే ఈ నిర్ణయం ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుంది.
విద్య అందరికీ అందుబాటులో ఉండాల్సిన సమయంలో, ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు విద్యాశాఖను నిర్వీర్యం చేసేలా ఉన్నాయి. గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాల స్ఫూర్తికి విరుద్ధంగా ప్రస్తుత నిర్ణయాలు ఉండటం విచారకరం. ఒకవైపు గురుకుల వ్యవస్థను దెబ్బతీస్తూ, మరోవైపు ఉన్నత విద్య అవకాశాలను కూడా కుదించే విధంగా ఈ విధానాలు కొనసాగుతున్నాయి. అందువల్ల, ప్రభుత్వం వెంటనే జీవో నం. 7ను వెనక్కి తీసుకోవాలి. అలాగే, పెండింగ్‌లో ఉన్న రూ. 10,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే, విద్యార్థుల హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించిన ఉస్మానియా యూనివర్సిటీ బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు నాగేందర్ కోదాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అకాల వర్షం-రైతన్న అతలాకుతలం

**-తడిసి ముద్దయిన ధాన్యరాశులు, -నేలరాలిన మామిడికాయలు,**

**-లబోదిబోమంటున్న రైతన్నలు**



**పెద్ద వంగర, విశాలజ్యోతి:** అకాల వర్షానికి రైతన్నలు అతలాకుతలమయ్యారు. మండల ంలోని వడ్డెకొత్తపల్లి,పోచారం గ్రామాలతోటి పాటు మరికొన్ని గ్రామాలలో ఆదివారం ఉద యం నుంచి బీభత్సమైన ఎండ కొడుతూనే మ ధ్యాహ్న సమయంలో ఉరుములు మెరు పులతో గాలి దుమారం నడుమ బీభత్సమైన వర్షం కురిసింది గాలి దుమాన దుమారానికి మామిడి తోటలో కాయలు రాలిపోయాయి చేతి కంది పంట నేలపాలు కావడానికి చూసి రైతులు తలలు పట్టుకుంటున్నారు. అదేవిధంగా ఆకారణంగా వచ్చిన వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడం వల్లనే ధాన్యం నీళ్ల పాలయిందని ఇప్పటికైనా ప్రభుత్వం రైతన్నల పట్ల దయతలిచి కొనుగోలు వేగవంతం చేయాలని కోరుకున్నారు. తడిసి ముద్దయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు

## తెలంగాణ ప్రగతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- మే 10న ప్రధాని మోడీ బహిరంగ సభ**

**- వాల్ రెంటింగ్స్ ప్రారంభించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**




**వరంగల్ , విశాలజ్యోతి:**మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ మే 10, 2026న తెలంగాణలో పర్యటించనున్న నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు ప్రాంతంలో ఈరోజు బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గోడలపై రాతల ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ గారి ఈ పర్యటనలో దాదాపు ?7,823 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఇందులో కాజీపేట-విజయవాడ మూడో రైల్వే లైన్, జాతీయ రహదారి ప్రాజెక్టులు (మహబూబ్ నగర్ ప్రాంతంలో), ఎయిమ్స్ బీబీనగర్, మరియు మల్లపూర్ పెట్రోలియం టెర్మినల్, జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ పార్క్ వరంగల్‌లో పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్ నిమ్స్ అభివృద్ధి, హాఫీజ్ పేట్, జోగులాంబ రైల్వే స్టేషన్ల అభివృద్ధి, వీటితో పాటు భవిష్యత్తులో వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్‌పోర్టుల పనులు కూడా పూర్తి కానున్నాయని గంట రవికుమార్ తెలిపారు.

ఈ పర్యటనను విజయవంతం చేయడానికి బీజేపీ జిల్లా నాయకత్వం వివిధ మండలాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

## సీతారామాంజనేయ స్వామి వారి ఆలయ శంకుస్థాపన



**పెద్దపల్లి జిల్లా విశాలజ్యోతి:** ఓదెల మండలం, జీలకుంట గ్రామంలోని నూతనంగా నిర్మించబోయే శ్రీశ్రీశ్రీ. సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం సుదర్శన యాగ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. అనంతరం పెద్దపల్లి మండలం,కనగర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన భూలక్ష్మి,మాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్టపన మహోత్సవంలో మరియు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ముందుగా పలు గ్రామాల సర్పంచ్లు మరియు గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు,ఉపసర్పంచ్లు , వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం




**తొర్రూరు, విశాలజ్యోతి:**తొర్రూరు పట్టణ కేంద్రంలో హిందూ సమ్మేళన సమితి తొర్రూర్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రాత్రి హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గండిపేట మహాదేవ్ ధర్మ పీఠం గురూజీ సద్గురు మహాదేవ్ స్వామీజీ తమయొక్క విశిష్టమైన సందేశాన్ని పట్టణ ప్రజలకు అందించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాంతానికి చెందిన పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు కుందూరు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు

# అడ్వకేట్స్ కి ఆరోగ్య బీమా కల్పించండి

**- న్యాయవాదులందరికీ బీమా ప్రయోజనాలు కల్పించాలి.**

**- సర్కారుకి తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ విజ్ఞప్తి.**




**హైదరాబాద్ విశాలజ్యోతి:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కోర్టులు, హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్స్ అందరికీ ఆరోగ్య బీమా పథకాన్ని కల్పించాలని, కొత్తగా ఎన్నికైన తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 2019 తర్వాత చేరి, ప్రస్తుతం ఈ పథకం పరిధిలోకి రాని వారితో సహా, న్యాయవాదులందరికీ ఆరోగ్య బీమా ప్రయోజనాలను అందించాలని కోరుతూ సంఘం నాయకులు న్యాయ కార్యదర్శి పాపిరెడ్డికి ఒక వినతిపత్రాన్ని ఆదివారం సమర్పించారు. పేదలు, అన్యాయానికి గురైన పక్షాలకు సేవ చేసే న్యాయ వ్యవస్థలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తారని గుర్తు చేశారు. అటువంటి న్యాయవాదులకు ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం నుంచి ప్రత్యేక చొరవ అవసరమని గుర్తించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రాక్టీసు చేస్తున్న యువ న్యాయవాదులకు సంక్షేమ మద్దతు అవసరమని హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ బలంగా అభిప్రాయపడింది. ప్రాక్టీస్ ప్రారంభ సంవత్సరాల్లో జూనియర్ న్యాయవాదులకు మద్దతుగా స్టైఫండ్ ప్రవేశపెట్టాలని అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. దాంతోపాటు, తెలంగాణ హైకోర్టు అసోసియేషన్ కు రావలసిన పెండింగ్ గ్రాంట్లను వీలైనంత త్వరగా విడుదల చేయాలని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, న్యాయవాద వృత్తికి సంక్షేమ ఆధారిత నిర్ణయాలు తీసుకుంటుందని అడ్వకేట్ అసోసియేషన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, ఈ వినతిపత్రాన్ని తెలంగాణ లా సెక్రటరీ పాపిరెడ్డికి అందజేసిన వారిలో హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు డి.ఎల్. పాండు, కార్యదర్శులు పి. శ్రవణ్ కుమార్ గౌడ్, నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ముట్టుకుంటే మూడినట్లే

**- గతంలో ఈ పథకాన్ని ఎత్తివేయాలని ముగ్గురు సీఎంల యత్నం**

**- రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి కెసిఆర్ ల నుంచే కాలేదు**

**- విద్యార్థుల వద్ద పీజులు వసూలు చేసుకోవాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్ కు వెళ్లాలి**

**- జీవో నెం. 07 ను ఉపసంహరించుకోవాలి.. పాత పద్ధతి కొనసాగించాలి**

**- ఫీజు బకాయిలు రూ.8 వేల కోట్లు వెంటనే చెల్లించాలి**

**- సీఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ**





**హైదరాబాద్ విశాలజ్యోతి:** ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడినట్లేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. జీవో నెంబర్ 7 ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి బీసీ నేత ఆర్ కృష్ణయ్య బహిరంగ లేఖ రాశారు.

ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జ్ ఒక తీర్పులో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసుకోవాలని తీర్పు చెప్పింది. ఆ తరువాత అటు ప్రభుత్వం మంజూరు చేసిన తర్వాత వాపస్ ఇవ్వాలని తీర్పు చెప్పింది. కోర్టు తీర్పు ప్రకారం చాలా కాలేజీలు విద్యార్థులను పీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. పీజులు వసూలు చేస్తున్నారు. కోర్టు తీర్పు ప్రభావం వలన శ్రీ ఇందు కాలేజీ యాజమాన్యం ఒత్తిడి వలన ప్రణీత్ అనే బిటిక్ 3 సంవత్సరాల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారు. ఇది పరిస్థితి అన్ని కాలేజీలలో ఉన్నది. ఇది యిలా యుండగా కేసు కోర్టులో నడుస్తుంది. ఇంకొకవైపు ప్రభుత్వం జీవో.నెం . 07ను ఏప్రిల్ 30న జారీ చేసింది. ఈ జీవో చూడడానికి బాగానే యుంది. కాని పేద వర్గాల చదువుకోకుండ చేస్తే కుట్ర ఇందులో యుంది. ఈ జీవో ప్రకారం ఫీజులు/స్కాలర్ షిప్ విద్యార్థుల ఖాతాలో వేయాలని యుంది. విద్యార్థుల ఖాతాలో పీజులు వేస్తే కాలేజి యాజమాన్యాలు అడ్మిషన్లు ఇవ్వడానికి కాలేజీ యాజమాన్యాలు ఎందుకు అంగీకరిస్తారు? వారి పీజులు ఎవరు చెల్లిస్తారు? ఇంకొక వైపు కాలేజి యాజమాన్యాలు విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేయరాదని అదేచించాడు. ఇది ఆచరణ సాధ్యామా! ఇది పరస్పర విరుద్ధంగా యుంది. కావున జీవో ను పూర్తిగా ఉపసంహరించుకోవాలి. గతంలో మాదిరిగానే ఈ స్కీమును అమలు చేయాలి. ఫీజులు కట్టి సోమతా ఉంటే ఈ స్కీమును ప్రభుత్వం ఎందుకు పడుతుంది. పైగా ఈ స్కీము పెట్టిన తర్వాత పెదవారు ఉన్నత విద్య సాంకేతిక విద్య చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. ఈ స్కీము పెట్టిన తర్వాత సమాజంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. కానీ అందుకు విరుద్ధంగా హైకోర్టు సింగిల్ బడ్జ ఇలా తీర్పు ఇవ్వడం అన్యాయం దీనితో పేద కులాల వారు చదువు కోవడం ఇబ్బందిగా తయారైంది. దీనితో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అడ్మిషన్లు సమయంలో కాలేజీలతో చదువుతున్నప్పుడు కాని లేదా కోర్సు పూర్తయిన తర్వాత టీ సి తీసి సమయంలో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేయరాదని ప్రభుత్వం జీవో 18 మరియు 50 అలాగే ఇతర అనేక జీవో లతో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఉన్నవి. అఖిల భారత సాంకేతిక విజ్ఞాన సంస్థ, అలాగే యూజీసీ దేశాలు యున్నవి. సుప్రీంకోర్టు- హైకోర్టు ఉత్తర్వులు ఉన్నవి. ఫీజులు కట్టి సోమత లేని వారి కోసం పేదవారు చదువుకోవాలని ఉద్దేశంతో ఈ స్కీము పెట్టడం జరిగింది.కోర్టులో విద్యార్థుల వద్ద ఫీజులు వాసులు చేసుకోవాలని తీర్పు రాగానే, కాలేజి యాజమాన్యాలు ఫీజులు కట్టాలని విద్యార్థులను వేదిస్తున్నారు. పైగా విద్యార్థులు ఫీజులు కట్టి స్తోమత లేకనే ఈ స్కీమును పెట్టిందాం, దీనిపై ఆధారపడి ఉచిత విద్య లభిస్తుందని చదువుకోవడానికి లక్షలాది మంది ముందుకు వస్తున్నారు. ఈ స్కీము పెట్టిన తర్వాత సమాజంలో చాలా మార్పు వచ్చింది. గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ స్రీము వలన రెండు తెలుగు రాష్ట్రాలలో 2కోట్ల కుటుంబాలు బాగుపడ్డాయి. గ్రామాలలో సర్వే చేస్తే 80 శాతం ఇళ్లలలో మగ పిల్లలు, ఆడపిల్లలు ఉన్నత విద్య చదివిన వారు చదువుతున్న వారు ఉన్నారు. ఇది సమాజంలో గొప్ప మార్పు తెచ్చింది. ఈ స్కీం పెట్టిన తర్వాత సమాజంలో విప్లమాత్మకమైన మార్పు వచ్చింది. ఈరోజు రోడ్లు వేసి దగ్గర, ఇండ్లు కట్టి దగ్గర మన లేబర్ వాడు దొరకడం లేదు. బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, ఒరిస్సా, బీహార్ నుంచి వచ్చిన లేబర్ ను వచ్చి పనిచేస్తున్నారు. ఇది కండ్ల ముందు కనిపిస్తున్న సత్యం. ఈ పీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. పరీక్షా సమయంలో హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉన్నత చదువులు ఆపిస్తున్నారు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక పెళ్లలేకపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థుల వద్ద ఫీజుల వసూలు చేయరాదని కాలేజీలకు గట్టి ఆదేశాలు జారీ చేయాలి. హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పుపై ఫుల్ బెంచ్ కు అప్పీల్ చేయాలి. పెండింగు ఫీజుల బకాయిలు 8 వేల కోట్లు వెంటనే చెల్లించాలి. కొత్తగా జారీచేసిన జి వో నెం. 7ను ఉపసంహరించుకోవాలి అని కృష్ణయ్య సీఎం రేవంత్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

## కరీంనగర్ కాల్పుల కేసు విచారణ వేగం పెంపు



**కరీంనగర్, విశాలజ్యోతి:**కరీంనగర్ లో సంచలనం సృష్టించిన కాల్పుల కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతమైంది. ఈ ఘటనలో ఐదుగురు నిందితులు పాల్గొన్నట్లు అధికారులు నిర్ధారించారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులు దోపిడీ లక్ష్యంతో కాల్పులకు పాల్పడ్డారు. రెండు బైకులపై వచ్చిన ఐదుగురు ఘటన అనంతరం పరారయ్యారు. వీరంతా పాత నేరస్తులేనని పోలీసులు గుర్తించారు. నిందితుల కోసం ప్రత్యేకంగా 12 దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చేపట్టారు. ఇదిలా ఉండగా, నిందితులు ఉపయోగించిన తుపాకీలు, బుల్లెట్లు డ్రైనేజీలో లభ్యమయ్యాయి. ఘటనాస్థలమైన జ్యువెలరీ షాప్‌లో కూడా కొన్ని బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించేందుకు పోలీసులు మరింత కట్టుదిట్టంగా చర్యలు చేపడుతున్నారు.

## హన్మకొండలో ట్రాఫిక్ పోలీసుల సమయస్ఫూర్తి



**- విద్యార్థినికి అండగా నిలిచిన సిబ్బంది**

**హనుమకొండ, విశాలజ్యోతి:**హన్మకొండ నక్కలగుట్టలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో (కేజీబీవి) పరీక్ష రాయడానికి వచ్చిన ఒక విద్యార్థిని తన హాల్ టికెట్ పోగొట్టుకోవడంతో ఆందోళనకు గురైంది. జనగామ జిల్లా ఒక గ్రామానికి చెందిన ఆమె పరిస్థితిని గమనించిన కాజీపేట ట్రాఫిక్ పెట్రోలింగ్ సిబ్బంది పిసి రాజేందర్ (1415), హెచ్‌జి సతీష్ (321) వెంటనే స్పందించారు. పరీక్షకు కేవలం 15 నిమిషాల సమయం మాత్రమే ఉండటంతో, మొబైల్ ద్వారా హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసి, సమీపంలోని జిరాక్స్ సెంటర్‌లో ప్రింట్ తీసి సకాలంలో విద్యార్థినికి అందజేశారు. వారి సమయస్ఫూర్తి వల్ల విద్యార్థిని ఏడాది కష్టం వృథా కాకుండా కాపాడబడింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసుల మానవత్వాన్ని ప్రశంసించారు.

PRGI No: TGBIL/25/A0946

# నిందితులను పట్టుకుంటాం.. కరీంనగర్ సీపీ వెల్లడి



**కరీంనగర్ :** కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ షాపులో దోపిడీ కేసు వివరాలను కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మీడియాకు వెల్లడించారు. ఐదుగురు తుపా కులతో ప్రవేశించారని తెలిపారు. బంగారం కొనుగోలు చేస్తున్నట్లు ప్రవర్తించి తుపాకులతో బెదిరించారని పేర్కొన్నారు. వారిలో నలుగురు నాలుగు రౌండ్లు ఫైరింగ్ చేశారని చెప్పారు. ఈ ఘటనలో నలుగురు సిబ్బ ంది గాయపడ్డారని అన్నారు. దోపిడీ తర్వాత వెపన్స్‌ను వారి వెంటనే తీసుకెళ్లారని వివరించారు. ఈ దోపిడీకి సంబంధించి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలి స్తున్నామని సీపీ తెలిపారు. నిందితులను కచ్చి తంగా పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నామని చెప్పారు. మరోవైపు ఈ ఘటనపై మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమ లాకర్ తీవ్రంగా మండిపడ్డారు. 24 గంటల్లోగా నిందితులను పట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కాల్పుల ఘటన ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని అన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 10.45 గంటల ప్రాంతంలో జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలరీ సిబ్బంది షాపు తెరిచి లాకర్ల నుంచి డిస్‌ప్లేలో నగలు పెడుతున్నారు. ఆ సమ యంలో రెండు బైక్‌లపై ఐదుగురు దుండగులు షాపులోకి ప్రవేశించారు. తుపాకులు చూపించి నగలు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. వారిపై 7-8 రౌండల్ కాల్పులు జరిపారు. అనంతరం పెద్ద బ్యాగ్‌లో బంగారు నగలను తీసుకుని పరార య్యారు. ఈ కాల్పుల్లో నలుగురు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. జ్యువెలరీ షాపులో దోపిడీ గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.

# కాంగ్రెస్ మోసాన్ని బయటపెట్టడానికే బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు

**వరంగల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసు న్నందుకు నిరసనగా ఈనెల 6న రైతు సంగ్రామ సదస్సు నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ వెల్లడించారు. హనుమకొండలోని హంటర్ రోడ్‌లో నిర్వహి ంచనున్న రైతు సంగ్రామ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం వరంగల్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయ కులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022 మే 6న వరంగల్‌లో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు హా మీలు ఇచ్చారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా, కాంగ్రెస్ రైతు డిక్లరే షన్ మోసాన్ని బయటపెట్టడానికే నిర్వహిస్తున్న వరంగల్ రైతు సంగ్రామ సదస్సును విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సు కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెల్లడించారు.

# వంద శాతం రుణమాఫీ చేస్తే.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేయను.. రేవంత్‌కు పట్నం నరేందర్ రెడ్డి సవాలు

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రికి రియల్ ఎస్టేట్ మీద ఉన్న ధ్యాస రైతులపై లేదని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేం దర్ రెడ్డి విమర్శించారు. ఎందుకు వారో త్స వాలు నిర్వహిస్తున్నారో వాళ్లకే తెలియదని అన్నారు. కొడంగల్‌లో ఎంతమందికి రుణ మాఫీ అయ్యిందో చర్చకు సిద్ధమా అని సవాలు విసి రారు. వంద శాతం రుణమాఫీ చేస్తే మళ్లీ నేను ఎమ్మెల్యేగా పోటీ చేయనని స్పష్టం చేశా రు. వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలం మెట్లకుంటలో వడ్ల కల్లాల దగ్గర బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే పట్నం



నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. 20 రోజులుగా కల్లాల్లోనే వడ్లు ఉన్నాయని.. వెంటనే వడ్లు కొనాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఆందోళనలతో రైతుబంధు తెలిపారు.

# కాంగ్రెస్ అంటే కరప్షన్.. కరప్షన్ అంటే కాంగ్రెస్.. ఎర్రోళ్ల శ్రీనివాస్ ఫైర్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు చిల్లర రాజ కీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అద్దంకి దయాకర్ కాదు.. అడ్డంకి దయాకర్ అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్.. కరప్షన్ అంటే కాంగ్రెస్ అని విమర్శించారు. కరప్షన్‌కు కాలేజీ పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సిలబస్ అవుతదని ఎద్దేవా చేశారు. తెలంగాణ వార్తలు హ్యామ్ రోడ్లలో 25 శాతం ఎక్సెస్ టెండర్లు ఇచ్చారని అడుగుతున్నామని తెలిపారు. అది నిజామా కాదా బయటపెట్టాలని ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌పై కాంగ్రెస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మైనింగ్‌పై మేం ఆధారాలతో సహా బయ టపెట్టామని తెలిపారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు అవినీతి చేసుకుంటూ మాపై నిందలా అని మండిపడ్డారు. రాష్ట్రంలోని అన్ని శాఖల్లో అవినీతి జరుగుతోందని తెలిపారు. కాంగ్రెస్ నేతలు బూతులు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. బీజేపీ అవినీతిపై రాహుల్ గాంధీ రోజూ విమర్శలు చేస్తున్నారని.. మోదీ, అదానీ దగ్గర రాహుల్ ఎంత కమీషన్ తీసుకుంటున్నారో చెబుతారా అని ప్రశ్నించారు. కమీషన్లు తీసుకునే నీచమైన సంస్కృతి కాంగ్రెస్‌ది అని విమర్శించారు.



కాంగ్రెస్ నేతలు అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. అక్రమ మైనింగ్‌పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కమీషన్లు, కాంట్రాక్టులు మీ కు.. నిందలు మాపై వేస్తారా అని ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. రాఘవ కన్‌స్ట్రక్షన్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. తెలంగాణ స్తున్నారని తెలిపారు.

# తెలంగాణలో బోటింగ్ బ్యాన్..

**హైదరాబాద్ :** ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. అలాగే పిల్లలకు వేసవి సెలవులు ఇచ్చేశారు. విహారయాత్రకు ఎక్కడికైనా వెళ్లాలని చాలామంది ప్లాన్ వేస్తుంటారు. ఇక సమ్మర్ అలా హాయిగా బోట్ షికారు చేయాలని చాలామందికి ఉంటుంది. తెలంగాణలోనూ చాలా ప్రాంతాల్లో బోటింగ్ సౌకర్యం ఉంది. అయితే తాజాగా మధ్య ప్రదేశ్ లోని బార్గి రిజర్వాయల్ వద్ద నర్మదా నదిలో ఇటీవల జరిగిన ఘోర పడవ ప్రమాదం కారణంగా తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. తెలంగాణలోని బోటింగ్ ప్రాంతాల్లో భద్రతపై ఆంక్షలు విధించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని బోటింగ్ కేంద్రాలకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ నూతన ఆదేశాలు జారీ చేసింది. ప్రతికూల వాతావరణంలో బోటింగ్ ను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చింది. రూల్స్ ను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసింది.

ఇటీవల మధ్యప్రదేశ్ జబల్ పూర్ జిల్లాలోని నర్మదా నదిపై ఉన్న బార్గి రిజర్వాయర్ వద్ద ఘోర పడవ ప్రమాదం జరిగిన విషయం



తెలిసిందే. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందారు. ప్రమాద సమయంలో పడవలో 35 నుంచి 40 మంది పర్యటకులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన దేశవ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చింది. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు హృదయాల్ని కలచివేస్తున్నాయి. అయితే మధ్యప్రదేశ్ బోటు ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం అయింది. పర్యటకుల భద్రతే లక్ష్యంగా రాష్ట్రంలోని అన్ని బోటింగ్ కేంద్రాల్లో కఠినమైన రూల్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ. ఈ మేరకు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది.

వేసవి సెలవుల కారణంగా బోటింగ్ కేంద్రాలకు పర్యటకులు అధిక సంఖ్యలో రావడం సహజం. అయితే బోటింగ్ కేంద్రాల వద్ద నిర్వాహకులు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏ చిన్న పొరపాటు జరిగినా ఇన్ ఛార్జులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తేల్చి చెప్పింది. పడవల్లో పరిమితికి మించి పర్యటకులను ఎక్కించడం, ప్రయాణికులకు లైఫ్ జాకెట్లను అందించకపోవడం వంటి ఉల్లంఘనలను ఏమాత్రం సహించేది లేదని పేర్కొంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నప్పుడు బోటింగ్ సర్వీసులను తక్షణమే నిలిపివేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది రాష్ట్ర ప్రభుత్వం.

# కరీంనగర్‌లోని జ్యువెలరీ షాపులో కాల్పులు.. భారీగా నగలు ఎత్తుకెళ్లిన దుండగులు

**కరీంనగర్:** కరీంనగర్ జిల్లాలో దోపిడీ దొంగలు రెచ్చి పో యారు. జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షా పులోకి ఐదుగురు దుండగులు తుపాకులతో చొర బడ్డారు. సిబ్బందిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి అందినకాడికి బంగారు నగ లను దోచుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా కల కలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకా రం.. ఉదయం 10.45 గంటల ప్రాంతంలో జ్యోతి నగర్‌లోని పీఎంజే జ్యువెలరీ సిబ్బంది షాపు తెరిచి లాకర్ల నుంచి డిస్‌ప్లేలో నగలు పెడుతున్నారు. ఆ సమయంలో రెండు బైక్‌లపై ఐదుగురు దుండగులు షాపులోకి ప్రవేశి ంచారు. తుపాకులు చూపించి నగలు ఎత్తుకె ళ్లేందుకు ప్రయత్నించారు. వారిని సిబ్బంది అడ్డుకు నేందుకు ప్రయత్నించగా.. వారిపై 7-8 రౌండల్ కాల్పులు జరిపారు. అనంతరం పెద్ద బ్యాగ్‌లో బంగారు నగలను తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో నలుగురు గాయ



పడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. జ్యువెలరీ షాపులో దోపిడీ గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిశీలి ంచారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. ఘటనాస్థలిలో కొన్ని బుల్లెట్ షెల్స్, తుపాకీ మ్యాగజైన్ స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఈ దోపిడీకి పాల్పడింది అంతర్రాష్ట్ర ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. ముందుగా రెక్కీ నిర్వహించి, అదును చూసి ఎటాక్ చేశారని భావిస్తున్నారు.

# తల్లి కోరిక నెరవేర్చిన తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్-ఎమోషనల్ ట్వీట్..

**హైదరాబాద్ :** తెలంగాణ డీజీపీగా తాజాగా ఎంపికైన సీని యర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ తాను ఎక్క డ ఉన్నా ప్రజలతో సత్సంబంధాలు కొనసా గిస్తారన్న పేరుంది. అలాగే సోషల్ మీడి యా లోనూ యాక్టివ్ గా ఉంటూ పలు అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటుంటారు. ఇ దే క్రమంలో ఆయన ఇవాళ ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఆయన అనారోగ్యంతో బాధప డుతు న్న తన తల్లిని తాజాగా పరామర్శించిన ఫొ టోల్ని షేర్ చేశారు. దీంతో పాటు సీవీ ఆనంద్.. తన తల్లిని ఉద్దేశించి ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. "మా అమ్మగారిని పరా మర్శించి, ఆమె ఆశీర్వాదం తీసుకున్నాను. ఆమె నవంబర్-జనవరి నెలల్లో చాలా అనా రోగ్యంతో ఉన్నారు, ఇప్పుడు మంచానికే పరిమిత మైనప్పటికీ, ఆరోగ్యం మెరుగుపడింది. తన కొడుకు ఈ రాష్ట్రానికి డీజీపీ కావాలన్న ఆమె ప్రగాఢ



వాంఛే ఆమెను నిలబెట్టిందని నాకు అనిపించింది. ఆమె ఎంతో సంతోషి ంచారు, నేను కూడా అంతే " అని సీవీ ఆనంద్ ట్వీట్ లో పేర్కొన్నారు. సీవీ ఆనంద్ డీజీపీగా ఎంపికయ్యారని తెలిసిన తర్వాత ఆమె తల్లిని కలిసారు. ఎప్పటి నుంచో తన కొడుకు డీజీపీ అవుతాడన్న ఆశతో ఉన్న ఆ తల్లిని కలిసి, తన కోరిక నేరవేర్చినట్లు సంతోషంగా చెప్పుకు న్నారు. దీంతో ఆమె కూడా ఆశీర్వదించి పంపింది.

# మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పినవన్నీ అబద్ధాలే : బీరం హర్షవర్ధన్ రెడ్డి

**హైదరాబాద్ :** కొల్లాపూర్ మాజీ సంస్థానాదీషుల 1600 ఎకరాల భూమిని తానే కాపాడిన అని మంత్రి అసత్యాలు ప్రచారం చేసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లా డుతూ. .కొల్హాపూర్ సంస్థానానికి సంబంధించి జూపల్లి చేసింది ఏమీ లేదన్నారు. 2021లోనే తాము సంస్థానం కోసం పని చేశామన్నారు. ఇటీవల స్థానిక కలెక్టర్ ఆ భూమికి సంబంధించి ఆదేశాలు జారీ చేసారు. ఒక వ్యక్తికి ఇంతా భూమి ఉండదు అని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ భూమి ని కాపాడింది అప్పుడున్న మా బీఆర్ఎస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఇకనైనా మంత్రి చూపల్లి మాపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. జూపల్లికి వయసు పెరిగినా.. బుద్ధి పెరగలేదని ఎద్దేవా చేశారు. మరోసారి ఇలా చేస్తే పరువు నష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న 44 ఎకరాల సీలింగ్ భూముల్ని అమ్మారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై మీ మిత్రపక్షం సీపీఐ మీ దృష్టికి తెచ్చినా స్పందించలేదు ఎందుకు అని ప్రశ్నించారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో



చెట్లు ఎలా కొట్టారు? ఎవరు చేస్తున్నారు? ఎవరి అండ చూసుకుని ఇలా చేస్తున్నారు? అడవిని కొట్టిన, కాల్చినవారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. ప్రైవేటు ఆస్తులపై ఉన్న ప్రేమ రైతులపై లేదని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు 30 లక్షల గోనె సంచులు రావాలి. లేదంటే అడుగడుగునా పోరాటం చేస్తుందన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ బంద్ చేసి నియోజకవర్గానికి మంచి చేయాలన్నారు. ఈ ల్యాండ్ కి సంబంధించి న్యాయ విచారణ చేపట్టండి. మా తప్పుంటే దేనికైనా సిద్ధం. జూపల్లి తప్పు ఉంటే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటారా? అని సవాల్ విసిరారు.

# కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పాలన : ఎర్రోళ్ల శ్రీనివాస్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో విడుతల వారిగా దోచుకునే బ్యాచ్ తయారైందని ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టరు ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులపై అవి నీతి ఆరోపణలు రాగానే ఒక్కొకరు బయటకు వచ్చి ఏది పడితే అది మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నుంచి మొదలు క్రింది స్థాయి నేతల వరకు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యడంలో పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. హ్యామ్ మోడల్ రోడ్లలో 25 శాతం ఎక్సెస్ టెండర్లు వేశారని హరీష్ రావు ఆధారాలతో సహ మీడియాకు వివరిస్తే ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఇష్టమొచ్చినట్లు



మాట్లాడుతూ అడ్డంకి దయాకర్‌గా మారారని వెల్లడించారు. కాంగ్రెస్ పాలన అంటేనే కరప్షన్ పాలన అని ఎద్దేవా చేశారు. హ్యామ్ మోడల్ రోడ్లలో బిడ్ ఓపెన్ అయిందా లేదా? ప్రకటి ంచాలని డిమాండ్ చేశారు. కొత్వాల్ గూడలో రాఘవ కన్స్ట్రక్షన్ పేరు మీద అక్రమంగా పనులు జరుగుతున్నాయని ఆధారాలతో సహ బయటపెడితే దాని పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నుంచి మొదలు క్రింది స్థాయి వరకు బూ తులు మాట్లాడడమే సరిపోతుందని ఆరోపి ంచారు. తెలంగాణ వార్తలుతెలంగాణలో బట్టి ట్యాక్స్, పొన్నం ట్యాక్స్, పొంగులేటి ట్యాక్స్, ఉత్తమ్ ట్యాక్స్ నడుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ హయంలో మొబిలైజేషన్ అడ్వాన్సుల విధానాన్ని రద్దు చేస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొబిలైజేషన్ అడ్వాన్సుల విధానాన్ని అమల్లోకి తెచ్చి ప్రజల సొమ్మును కొల్లగొ డుతుందని తెలిపారు .28 నెలల కాంగ్రెస్ పాలనలో 28 శాఖల్లో అవినీతి జరిగిందని, అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్‌కు డిమాండ్ చేశారు.

# కేసీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు



**నిజామాబాద్, మే 03:** నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అర్వింద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో రూ.8 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని ఆయన ప్రకటించారు. పసుపు రైతులకు మంచి మద్దతు ధర లభిస్తోందంటే దానికి కారణం ప్రధాని మోదీ మాత్రమేనని స్పష్టం చేశారు.

'కేసీఆర్‌కు మతిభ్రమించింది. నమ్మిన నాయకులను మోసం చేయడం ఆయనకు అలవాటు. బీఆర్ఎస్‌లో చేరిన జీవన్‌రెడ్డిని కూడా కేసీఆర్ మోసం చేస్తారు, కేసీఆర్ శకం ముగిసి పోయింది. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ స్థా యిలో మత్తు పదార్థాలను సరఫరా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలనపై పట్టు లేదు. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ లను కూడా మరచిపోయారు. ధాన్యం కొను ళ్లలో తీవ్రస్థాయిలో జాప్యం జరుగుతోంది. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను వారం రోజుల్లోగా కొనుగోలు చేయాలని బీజేపీ అల్టిమేటం జారీ చేసింది. సరైన వస్తుంది' అని అన్నారు.

## వైసీపీని 'గొడ్డలి పార్టీ' అనకుంటే మరేమంటారు?: ఎమ్మెల్యే అహ్మద్



**అమరావతి, మే 03:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, టీడీపీ నేత మహమ్మద్ నసీర్ అహ్మద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి గొడ్డలి సంస్కృతిని పెంచి పోషించినందుకే జగన్ రెడ్డి పార్టీని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారని వ్యంగ్యంగా అన్నారు. ఆదివారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజనీ తమది గొడ్డలి పార్టీ కాదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సొంత బాబాయ్‌ని గొడ్డలితో నరికి చంపిన చరిత్ర కలిగిన వైసీపీని 'గొడ్డలి పార్టీ' అనకుంటే మరేమంటారు? అని జగన్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. అధికారం కోసం కన్నవాళ్లను బజారుకీడ్చి.. అడ్డు వచ్చిన వారిని అంతమొందించే మనస్తత్వం వైఎస్ జగన్‌ది అన్నారు.

పరిటాల రవి హత్య నుంచి నేటి వివేకా హత్య వరకు రక్త చరిత్రను కొనసాగిస్తున్న ఘనత కూడా వైఎస్ జగన్‌దేనని టీడీపీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీసీ వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలు, జాలయ్య యాదవ్ వంటి సామాన్య కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నది వైసీపీ కాదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి.. ఆతడి శవాన్ని ఇంటికే పంపిన అమానవీయ సంస్కృతి కూడా వైసీపీదేనంటూ ఆ పార్టీనేతలకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే చురకలంటించారు. మాస్కు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి, ఆయన ప్రాణాలు పోయేలా చేసింది గొడ్డలి పార్టీ కాదా? అని ఆ పార్టీ నేతలను ప్రశ్నిం చారు. గుంటూరు రమ్య, పలమనేరు మిస్బా, పులివెందుల నాగమ్మ.. ఇలా ఎందరో ఆడబిడ్డల హత్యలకు జగన్ పాలనే కారణమని కుండ బద్దలు కొట్టారు. నిందలు మోపి, మానసిక క్షోభకు గురి చేసి అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల శివ ప్రసాదరావు ప్రాణాలు తీసిన పాపం కూడా వైసీపీదేనని పేర్కొన్నారు. నంద్యాలలో మైనార్టీ కుటుంబం సామూహిక ఆత్మహత్య చేసుకోవడానికి వైసీపీ నేరపూరిత పాలననే కారణమన్నారు. పరిటాల రవి, వివేకా హత్య కేసుల్లో సాక్షులను కూడా వరుసగా అంతమొందించిన చరిత్ర వైఎస్ జగన్ రెడ్డిది అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ స్పష్టం చేశారు. అధికారులు, విపక్షాలనే కాకుండా.. చివరికి సొంత పార్టీ నేతలను కూడా చిత్రహింసలు పెట్టిన సైకో పార్టీ వైసీపీ అని అభివర్ణించారు. నేరపూరిత రాజకీయాలు చేస్తున్న వైఎస్ జగన్ రెడ్డితోపాటు వైసీపీ.. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమని టీడీపీ ఎమ్మెల్యే అహ్మద్ చేశారు.

## భద్రతా సిబ్బంది వైఫల్యం జరగలేదు: టీటీడీ క్లారిటీ..





**తిరుపతి:** జిల్లాలోని నాగలాపురం శ్రీ వేద నారాయణస్వామి ఆలయం వద్ద భద్రతా సిబ్బంది వైఫల్యమంటూ వస్తున్న వార్తలపై టీటీడీ స్పందించింది. టీటీడీ భద్రతా సిబ్బంది వైఫల్యం అన్న వార్తలో నిజం లేదని తేల్చి చెప్పింది. సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దని భక్తులను టీటీడీ అధికారులు కోరారు. నాగలాపురం గ్రామంలోని శ్రీ వేద నారాయణస్వామి ఆలయానికి స్థానిక ఎమ్మెల్యే ఈరోజు (ఆదివారం) ఉదయం వచ్చారని అధికారులు తెలిపారు.

స్వామివారి దర్శనం కోసం ఎమ్మెల్యే, ఆయన సిబ్బంది ఆలయంలోకి ప్రవేశించే సందర్భంగా చిన్నపాటి వాదన జరిగిందని టీటీడీ అధి కారులు వెల్లడించారు. ఎమ్మెల్యేతో పాటు వచ్చిన గన్‌మెన్ తన తుపాకీ తీసుకుని రావ డంతో టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది వారించడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో సదరు గన్‌మెన్ దర్శనానికి వెళ్లకుండా ఉండిపోయారని చెప్పారు.

# ప్రకాశ్‌రాజ్ పొలిటికల్ జోకర్.. కిరణ్ రాయల్ షాకింగ్ కామెంట్స్



**తిరుపతి, మే 3 :** ప్రముఖ సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌పై జనసేన నేత కిరణ్ రాయల్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రకాశ్‌రాజ్ ఓ పొలిటికల్ జోకర్ అని ఎద్దేవా చేశారు. ప్రకాశ్‌రాజ్ ఒక అపరిచితుడని... ఉత్తమమైన మనిషి కాద... ఆయన ఉత్తమ నటుడు మాత్ర మేనని చెప్పుకొచ్చారు. ఈరోజు (ఆదివారం) తిరుపతి వేదికగా కిరణ్ రాయల్ మీడియాతో మాట్లాడారు. ప్రకాశ్‌రాజ్.. ఫిల్మ్‌ఛాంబర్ ఎన్నికల్లో మెగా ఫ్యామిలీ కాళ్లు పట్టుకున్నారని సెటైర్లు గుప్పించారు. వైసీపీ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ప్రకాశ్‌రాజ్ ఒక మాటనైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. అలా ఆయన మాట్లాడితే దైవ భక్తి ఉందని.. తాము అప్పుడు ఆయన మాటలను ఒప్పుకుంటామని పేర్కొన్నారు.

వైసీపీ హయాంలో జరిగిన పాపాలపై మాట్లాడే పరిస్థితి తమకు మళ్లీ మళ్లీ వస్తోందని అన్నారు. టీటీడీ నెయ్యి కల్తీ విషయం ప్రపంచాన్ని కుదిపేస్తోందని చెప్పుకొచ్చారు. కల్తీకి పాల్పడిన దొంగలు దొరల్లా తిరుగుతున్నారని విమర్శించారు. రసాయనాలతో చేసిన నెయ్యి అని సీబీఐ సిట్ తేల్చిందని చెప్పుకొచ్చారు. అసలు దొంగ ధర్మరెడ్డినేనని... ఈవో సింఘాల్, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిని మేనేజ్ చేశారని విమర్శించారు. ఈ దొంగలను వెంటనే ప్రభుత్వం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చీటింగ్, కల్తీ ఆహారం, భక్తు ల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు.. వారి వ్యవహార శైలిపై కేసు నమోదు చేయాలని కోరారు. ధర్మారెడ్డి చేసిన తప్పులకు శిక్ష అనుభవించారని... ఇకనైనా ధర్మారెడ్డి మారాలని సూచించారు. అపచారం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటేనే భయం వల్ల వేరొకరు ఇలాంటి తప్పులు చేయరని చెప్పారు. వైసీపీ నేతలు సిఫార్సు చేస్తే ఓ కమిటీ నియమించి విచారణకు ఆదేశిస్తామని అన్నారు. వైసీపీ కోరే కమిటీ సైతం... టీటీడీ నెయ్యి కల్తీ జరిగిందనే రిపోర్ట్ ఇస్తుందని కిరణ్ రాయల్ పేర్కొన్నారు.

## పంతం నెగ్గించుకున్న రఘురామ..! ఎట్టకేలకు ఆకివీడులో తొలి అడుగు..!



**అమరావతి, మే 03:** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ఎట్టకేలకు తన పంతం నెగ్గించుకున్నారు. తన నియోజకవర్గం ఉండి పరిధిలోకి వచ్చే ఆకివీడులోని పెద్దపేటలో ఉన్న గొంతెనమ్మ ఆలయాన్ని రాత్రికి రాత్రే కూల్చి, దాని స్థానంలో రామాలయ నిర్మాణం చేపట్టే ందుకు రఘురామ చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి వచ్చాయి. రోడ్డుపై గొడవల నుంచి హైకోర్టు వరకూ వెళ్లిన ఈ వ్యవహారంలో ఎట్టకేలకు రఘురామ తొలి అడుగు వేశారు.

ఇవాళ ఆకివీడు పెద్దపేటలో రామాలయ నిర్మాణానికి రఘురామకృష్ణంరాజు శంఖుస్థాపన చేశారు. ఆయన కుటుంబ సభ్యులతో పాటు మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, కూటమి పార్టీల కార్యకర్తలు, నేతలు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. దీంతో శాస్త్రోక్తంగా రామాలయ నిర్మాణానికి రఘురామరాజు రాయి వేశారు. అనంతరం పూజలు నిర్వహించారు. త్వరలో ఇక్కడ భవ్యమైన రామాలయ నిర్మాణం జరుగుతుందని రఘురామరాజు ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు ఇక్కడ ఉన్న గొంతెనమ్మ ఆలయం కూల్చి వేతకు నిరసనగా స్థానిక దళితులు ఆందోళనలు చేశారు. ఈ సందర్భంగా దాడులకు దిగారని దళితులపై కేసులు కూడా నమోదు చేశారు.

## ఏపీలో ఈ జిల్లాల్లో వర్షాలు



**అమరావతి, మే 03:** ఏపీలో భిన్న వాతావరణం నెలకొంది. ఒకవైపు ఎండవేడి ఉక్కిరిబిక్కిరికి గురి చేస్తోండగా.. మరో వైపు వర్షాలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తోన్నాయి. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి పరిస్థితే నెలకొంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదవ ుతున్నప్పటికీ.. అక్కడక్కడ చెదురుమదురుగా కురుస్తోన్న వర్షాలు ప్రజలను సేదతీరుస్తోన్నాయి. మెజారిటీ జిల్లాల్లో వడ గాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో నేడు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. రెండు రోజుల పాటు కొన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత స్వల్పంగా తగ్గి ఆకాశం మేఘా వృతమై ఉంటుందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. వాతావరణం కొంత చల్లగా మారుతుందని, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ద్రోణి ప్రభావంతో నేడు కూడా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మ న్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవ కాశం ఉంది. అలాగే అన్నారు.

## మహానాడును.. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తాం: మంత్రి ఆనం



**నెల్లూరు, మే 3 :** తెలుగుదేశం పార్టీ ప్రతి ఏటా నిర్వహించే మహానాడును ఈసారి నెల్లూరు జిల్లాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిం చాలని నిర్ణయించామని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. మహా నాడు నిర్వహణకు పలుచోట్ల స్థలాలను చూశా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దస ంఖ్యలో డెలిగేట్స్ వస్తారని తెలిపారు. ఈ స్థలాలకు సంబంధించిన నివేదికలను జాతీయ పార్టీకి పంపించామని చెప్పుకొచ్చారు. ఒకటి, రెండు రోజుల్లో ఈ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈరోజు (ఆదివారం) నెల్లూరు జిల్లాలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 44 ఏళ్ల క్రితం దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు టీడీపీ స్థాపించినప్పటి నుంచి మహానాడు జరుగుతోందని తెలిపారు. ఈసారి మహానాడును నెల్లూరులో నిర్వహించాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నిర్ణయించారని అన్నారు. ఉత్తరాంధ్రలో ప్రముఖ పరిశ్రమలు.. ఉత్తరాంధ్రలో ప్రపంచ ప్రఖ్యాత పరిశ్రమలకు శంకుస్థాపనలు చేశామని ఆనం రామనారాయణ రెడ్డి వివరించారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్రమంత్రులు హాజరుకానున్నారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థల్లో రెండవది అయిన గుగూల్ సంస్థకి విశాఖపట్నంలో శంకుస్థాపన జరిగిందని ప్రస్తావించారు. అందుకే శ్రీకాకుళంలో నిర్వహించాలని తలపె ట్టిన మహానాడును నెల్లూరుకి మార్చినట్లు వివరించారు. నెల్లూరులో మొట్టమొదటిసారిగా మహానాడు జరగబోతుందని చెప్పుకొచ్చారు. ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించిన టీడీపీ, ఇవాళ జాతీయ పార్టీల్లో నాల్గోదిగా ఎదిగిందని ఉద్ఘాటించారు. మహానాడులో మొదటి రెండు రోజులు కనీసం 25వేల మంది డెలిగేట్స్ పాల్గొంటారని వెల్లడించారు. మూడోరోజు ఎనిమిది లక్షల మందితో బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. నెల్లూరు జిల్లాలో చాలా జాతీయ రహదారులకు గతంలో నాంది పలికామని ప్రస్తావించారు. చెన్నై – కోల్‌కత్తా, చెన్నై – ఢిల్లీ జాతీయ రహదారులు ఉండేవని తెలిపారు. నాటి ప్రధాని వాజ్‌పేయితో చంద్రబాబు చర్చి ంచి పెద్దఎత్తున జాతీయ రహదారులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. మొదట నెల్లూరు చెన్నై నాలుగులైన్ల జాతీయ రహదారి నిర్మించినట్లు చెప్పారు. దేశంలో ఆ తర్వాత పెద్దఎత్తున జాతీయ రహదారులు నిర్మించారని అన్నారు. కృష్ణపట్నం పోర్టు నుంచి ముంబై కాండ్లా పోర్టుకు జాతీయ రహదారి మంజూరైందని .. ఇందుకోసం భూ సేకరణ పూర్తైందని తెలిపారు జగన్ అండ్ కోవి అసత్యాలు..రూ.3653 కోట్లతో అంచనాలు రూపొందించామని.. ఇం దుకు అవసరమైన నిధులు మంజూ రయ్యా యని ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. త్వరలోనే టెండర్లు పిలిచి, పనులు ప్రారంభిస్తామని తెలిపారు. దీనివల్ల ఆత్మకూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లోని పలు తుందన్నారు.

# శ్రీవారి లడ్డూలో రసాయనాల నెయ్యి.. ఆ నలుగురిదే బాధ్యత: భానుప్రకాశ్ రెడ్డి



**తిరుపతి, మే 03:** తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)కి సరఫరా చేసిన రసాయనాల నెయ్యికి ఆ నలుగురిదే బాధ్యత అని పాలక మండలి సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి తెలిపారు. దినేశ్ కుమార్ ఏకసభ్య కమిషన్ కూడా అదే విషయాన్ని స్పష్టం చేసిందన్నారు. ఆదివారం తిరుపతిలోని ప్రెస్ క్లబ్‌లో భానుప్రకాశ్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అప్పటి టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, వైవీ సుబ్బారెడ్డి, ఏవీ ధర్మారెడ్డితోపాటు భూమన కరుణాకర్ రెడ్డి పాత్ర కీలకమని కమిషన్ తేల్చిందన్నారు. నిబంధనలు సడలింపు వలనే నెయ్యి కల్తీ జరిగిందని చెప్పారు. మే 6వ తేదీన టీటీడీ పాలకమండలి సమావేశం జరుగుతుం దన్నారు. ఈ సమావేశంలో ఈ నలుగురిపై చర్యలు తీసుకోవాలని తీర్మానం చేస్తామని భానుప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బందాన్ని (సిట్) ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ నివేదికను ప్రభుత్వానికి సిట్ అందజేసింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అంద జేసి ంది. సీఎం జోక్యం చేసుకోవాలి: టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడుమరోవైపు టీటీడీ మాజీ పాలకమండలి సభ్యుడు ఓవీ రమణ ఆదివారం తిరుపతిలో మాట్లాడుతూ.. గత రెండేళ్లలో శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత పెరిగిందేమీ లేదని పెదవి విరిచారు. తిరుమల లడ్డులో జీడిపప్పు, ద్రాక్ష, కలకండ, యాలికలు వంటి ఆహార పదార్థాలు కనిపించడం లేదన్నారు. 165 గ్రాముల లడ్డులో దిట్టం ఎక్కడుందంటూ ఆయన ప్రశ్నించారు. పాలకమండలి సభ్యుడుగా పని చేసిన తాను లడ్డును ఇలా ఎగ్జిబ్యూట్ చేసి చూపించడం చాలా బాధగా ఉందన్నారు. దినేశ్ కుమార్ వన్‌మెన్ కమిషన్ కూడా కొను గోళ్ళలో అక్రమాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు.

## తిరుమలలో దుకాణదారులకు కీలక ఆదేశాలు



**తిరుమల :** లక్షలాదిమంది భక్తులు సందర్శించే పుణ్యక్షేత్రం.. తిరుమల. ప్రతిరోజూ లక్షమందికి తగ్గ కుండా భక్తులు అక్కడ ఉంటారు. వందల సం ఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇటువంటి పవిత్ర ప్రదేశంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండ టానికి జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుది ట్టమైన చర్యలు తీసుకుంటోంది. తిరు మల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ విభా గంతో కలిసి ఆపరేషన్ వజ్రప్రహార్ నిర్వ హిం చింది. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడానికి ఈ ఆపరేషన్ వజ్రపహార్ చేపట్టారు జిల్లా పోలీసు, టీటీడీ విజిలెన్స్ విభాగం అధికారులు. దీని కింద ప్రత్యేక నాకాబందీ తనిఖీలు చేపట్టారు. తిరుమలతో పాటు ఆకాశగంగ, శ్రీ వేణు గోపాలస్వామి ఆలయం పరిసర ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళికృష్ణ పర్యవేక్షణలో ఈ తనిఖీలు సాగాయి. వారు దగ్గరుండి తనిఖీలు చేశారు.


పోలీసులతో పాటు టీటీడీ విజిలెన్స్, అటవీ, అగ్ని మాపక, రెవెన్యూ, ఎక్సైజ్, ఆరోగ్య శాఖలు, బాంబు డిస్పోజల్ బృందాల నుండి సుమారు 45 మంది సిబ్బంది ఈ జాయింట్ కోఆర్డినేషన్ సెక్యూ రిటీ డ్రైవ్‌లో పాల్గొన్నారు. తనిఖీల కోసం ప్రత్యేకంగా రెండు బృందాలను ఏర్పాటు చేశారు. స్థానిక దుకాణాల్లో సోదాలు నిర్వహి ంచారు. వారి లైసెన్స్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన గుర్తింపు లేని 18 మందిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు.. ఎన్నారై టెకీ దుర్మరణం




**అమరావతి, మే 03:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న జయరాం (27) అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ముదినేపల్లి మండలం చినపాలపర్రు వద్ద జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఈ దుర్ఘ టన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ముదినేపల్లి మండలం వనుదుర్రు గ్రామానికి చెందిన జయరాం.. బంధువుల వివాహ వేడుక కోసం ఇటీవలే స్వగ్రామానికి వచ్చాడు. పెళ్లి వేడుకలు ముగియడంతో జయరాం తిరిగి అమెరికా వెళ్లేందుకు శనివారం తెల్లవారు జామున కారులో హైదరాబాద్ విమానాశ్రయానికి బయలుదేరాడు. కారు చినపాలపర్రు వద్దకు రాగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకున్నట్లు తెలు స్తోంది. దాంతో అదుపుతప్పిన కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న టిప్పర్ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. జయరాం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కారు నడుపుతున్న డ్రైవర్‌కు స్వల్ప గాయా లయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి ఆసుపత్రికి తరలించారు.

# పవనన్నా "ప్లీజ్ కాపాడండన్నా".. నన్ను చంపేస్తారు



**అమరావతి, మే 03:** పొట్టకూటి కోసం విదేశాల బాట పట్టిన ఓ తెలుగు మహిళకు ఎదురైన దారుణ పరిస్థితి... ఇప్పుడు హృదయాలను కదిలిస్తోంది. అన్నమ య్య జిల్లా వాల్మీకి పురా నికి చెందిన షానల్ అనే మహిళ.. మస్కట్‌లో ఎదుర్కొంటున్న నరక యాతనను వీడియో రూపంలో బయటపెట్టి సహాయం కోరింది. కన్నీళ్లతో పవనన్నా "ప్లీజ్ కాపాడండన్నా".. నన్ను చంపేస్తారు అంటూ ఆమె చేసిన విజ్ఞప్తి ప్రస్తుతం సోషల్ మీడి యాలో వైరల్ అవుతూ అందరినీ కలచివేస్తోంది. అసలేం జరిగిందంటే..? పేదరికంతో పోరాడుతూ ముగ్గురు చిన్నారుల భవిష్యత్తు కోసం ఏదైనా చేయాలని సంకల్పించిన షానల్... అప్పులు చేసి మరీ ఓ ఏజెంట్ సహా యంతో విదేశాలకు వెళ్లింది. మంచి జీతం, మంచి పని ఉంటుందని నమ్మి అడుగు పెట్టిన ఆ నేల... ఆమెకు ఊహించని కష్టాల బాటను చూపింది. కుటుంబానికి బలంగా నిలవాలని వెళ్లిన ఆమె... ఇప్పుడు తాను బతకడమే కష్టమైపోయిందని కన్నీళ్లు పెట్టుకుంటోంది. మస్కట్‌కు వెళ్లిన కొద్దిరోజుల్లోనే పరిస్థితి పూ ర్తిగా మారిపోయిందని షానల్ తెలిపింది. తన యజమాని (సేఠ్) రోజూ శారీరకంగా, మాన సికంగా వేధిస్తున్నాడని.. కొన్నిసార్లు గదిలో బంధించి ఆహారం, నీరు కూడా ఇవ్వడంలేదని ఆమె వాపోయింది. బయటకు వెళ్లే అవకాశం లేకుండా పూర్తిగా నిర్బంధంలో ఉంచుత న్నా రని, సహాయం కోసం ఎవరికీ ఫోన్ చేయ డానికి కూడా అవకాశం ఇవ్వడంలేదని చెప్పి ంది. తీవ్ర ఒత్తిడి, భయంతో తాను ఆరోగ్యంగా కూడా లేనని, ఫిట్స్ వచ్చే పరిస్థితి వచ్చిందని ఆమె తెలిపింది.

ప్రాణ భయంతో బాత్రూంలోకి వెళ్లి, ఎవరికీ తెలియకుండా తన ఫోన్‌లో ఈ వీడియోను రికార్డు చేసినట్లు షానల్ వెల్లడించింది. "నన్ను కాపాడండి... నేను బతకలేకపోతున్నాను... నేను చనిపోతే నా పిల్లలు అనాథలవుతారు..." అంటూ ఆమె చేసిన వేడుకోలు ఎవరి మనసునైనా కదిలించేలా ఉన్నాయి. ఒక తల్లి తన పిల్లల కోసం ఎంతటి బాధనైనా భరిస్తుందో... కానీ చివరికి సహాయం కోసం ఇలా విలపించాల్సి రావడం బాధాకరం. ఈ వీడియోలో షానల్ ప్రత్యేకంగా ఉప ముఖ్యమంత్రి ఉద్దేశించి విజ్ఞప్తి చేసింది. "సార్... మీరు వెంటనే స్పందించి నన్ను ఇక్కడి నుంచి బయటకు తీసుకెళ్లాలి... నా పిల్లల కోసం నేను బ్రతకాలనుకుంటున్నాను" అంటూ ఆమె చేసిన విజ్ఞప్తి మరింత హృదయ విదా రకంగా మారింది. అయితే ఇలాంటి ఘటనలు కొత్తవి కావని.. విదేశాల్లో ఉపాధి కోసం మహిళలు మోసపోయి